మన రాష్ట్రం మన పత్రిక
నమస్తే తెలంగాణ
NAMASTE TELANGANA

గురువారం THURSDAY 20.3.2025 | హైదరాబాద్ HYDERABAD | పేజీలు: 14+4 Pages: 14+4
సంపుటి (Volume): 14 || సంచిక (Issue): 284 || వెల (Price) రూ.6.50
PUBLISHED FROM HYDERABAD • KARIMNAGAR • WARANGAL • KHAMMAM • NALGONDA • MAHABUBNAGAR • NIZAMABAD
www.ntnews.com /ntdailyonline

గురువారం, సూర్యోదయం: 6-20, సూర్యాస్తమయం: 6-27. శ్రీ క్రోధి నామ సంవత్సరం ఉత్తరాయణం శిశిర రుతువు ఫాల్గుణ మాసం కృష్ణ పక్షం తిథి: షష్ఠి రాత్రి 2-45 వరకు. నక్షత్రం: అనురాధ రాత్రి 11-31 వరకు. వర్జ్యం: తెల్లవారుజామున 5-38 నుంచి మర్నాడు ఉదయం 7-23 వరకు. రాహుకాలం: పగలు 1-54 నుంచి పగలు 3-24 వరకు. దుర్ముహూర్తం: ఉదయం 10-22 నుంచి ఉదయం 11-11 వరకు, పునర్ దుర్ముహూర్తం: పగలు 3-12 నుంచి సాయంత్రం 4-01 వరకు. అమృతకాలం: పగలు 11-57 నుంచి పగలు 1-44 వరకు.

రేవంత్‌ను తిట్టిండని దళిత రైతు వెంకటయ్య అరెస్ట్

అన్నం పళ్లెం గుంజేసి!

77 ఏండ్ల వృద్ధుడిపై సర్కారు దౌర్జన్యం

భూమిని లాక్కోవడంతో మానుకోట రైతు ఆక్రోశం

సీఎంను తిట్టాడంటూ అక్రమంగా కేసు.. అరెస్ట్

- రెక్కలిరిచి పోలీసోళ్లు పట్టుకుపోయిండ్రు
- రేవంత్‌రెడ్డిని ఏమో అన్నవట అని బెదిరిచ్చిండ్రు
- ఎక్కడికి తీస్కపోతాండ్రో చెప్పమంటే చెప్పలేదు
- ఆయనకు ఏమన్న జరిగితే రేవంత్‌రెడ్డిదే బాధ్యత
- దర్శనం వెంకటయ్య భార్య లక్ష్మి కన్నీరుమున్నీరు

ఇనుగుర్తి, మార్చి 19 : ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని తిట్టాడన్న కారణంతో 77 ఏండ్ల దళిత వృద్ధుడిని సీసీఎస్ పోలీసులు లాక్కెళ్లిన ఘటన మహబూబాబాద్ జిల్లా ఇనుగుర్తి మండలం చిన్నముప్పారంలో బుధవారం కలకలం రేపింది. చిన్నముప్పారానికి చెందిన దర్శనం వెంకటయ్యకు గతంలో మూడెకరాల అసైన్డ్ భూమి ఉండేది. అందులోనే వ్యవసాయం చేసుకుంటూ వృద్ధ దంపతులు జీవనం సాగించేవారు. ఈ భూమిని ప్రభుత్వం లాక్కున్నది. దీంతో వారికి బతుకుదెరువు లేకుండా పోయింది. ఈ క్రమంలో ప్రభుత్వానికి తన సమస్యను విన్నవించుకునేందుకు ఇటీవల హైదరాబాద్ వెళ్లాడు. అక్కడ యూట్యూబ్ చానల్‌లో మాట్లాడుతూ రేవంత్ సర్కారు తీరుపై మండిపడ్డాడు. ఇది కాస్తా సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. ఈ వీడియోను పోస్ట్ చేశారన్న కారణంతో ఇటీవల మహిళా జర్నలిస్టులు రేవతి, తన్వీ యాదవ్‌ను పోలీసులు అరెస్ట్ చేయగా ఇటీవలే వారు విడుదలయ్యారు. అనుచిత వ్యాఖ్యలు చేశాడన్న కారణంతో వృద్ధుడిపై హైదరాబాద్ సైబర్ క్రైం పోలీసులు కేసు నమోదు చేశారు. బుధవారం మధ్యాహ్నం వ్యవసాయ పనులు ముగించుకొని వచ్చి వృద్ధ దంపతులు అన్నం తింటుండగా మఫ్టీలో వచ్చిన పోలీసులు వెంకటయ్యను అరెస్ట్ చేసి తీసుకెళ్లారు. అతడిని హైదరాబాద్‌కు తరలించినట్టు తెలిసింది.

'మేము తోట ఏరబోయి వచ్చినం. వచ్చినంక నా భర్తకు అన్నం పెడుతున్న. అయినె తింటుండంగ ముగ్గురొచ్చిండ్రు. ఒకాయన పోలీసు డ్రెస్ మీదున్నడు. ఇద్దరేమో తెల్లబెట్టలేసుకున్నరు. వచ్చుడు వచ్చుడే రావయ్య రా.. నువ్వట రేవంత్‌రెడ్డిని ఏమో అన్నవట అనుకుంట తినేటోని పళ్లెమాడ గుంజిపెట్టి అటో రెక్క ఇటొకరెక్క పట్టుకొని తీస్కానిపోయిండ్రు. ఏంది ఎక్కడికి తీస్కపోతాన్రు. ఏం సంగతి? నా ముసలోడు బువ్వదినకుండ తీస్కపోతార్రెందుకు? అనడిగినా నాకేం చెప్పలేదు. నా భర్తను తీస్కోని కార్ల ఏసుకొని ఎళ్లిపోయిండ్రు. నేను ఏడ్సుకుంట ఇంట్లకచ్చిన. నా భర్తకు బీపీ ఉన్నది. షుగర్ ఉన్నది. తల్కాయె మంచిగలేదు. ఆయినెకు ఏదన్న జరిగితే సర్కారుదే బాధ్యత. రేవంత్‌రెడ్డే పెట్టుకోవాలె. నా భర్తను నా ఇంటికి తీస్కరాండ్రి'

- దర్శనం వెంకటయ్య భార్య లక్ష్మి

దళితులపై దాష్టీకం

రసమయి ఇంటిపై దాడికి యత్నం!

- మానకొండూరు కాంగ్రెస్ శ్రేణుల దౌర్జన్యం
- మూకుమ్మడిగా వెళ్లి ఇంటిపై దాడికి పన్నాగం › 11
- అడ్డుకుని అదుపులోకి తీసుకున్న పోలీసులు
- గృహనిర్బంధంలో మాజీ ఎమ్మెల్యే బాలకిషన్
- కవ్వంపల్లి అవినీతిని ప్రశ్నించినందుకే: హరీశ్
- ఎమ్మెల్యే దిష్టిబొమ్మ దహనం చేసిన బీఆర్ఎస్

పేదలపైనే మీ ప్రతాపమా?

పెద్దల సంగతేంది?



- పేదల ఇండ్లు కూల్చి చెరువుల రక్షణా?
- సంపన్నులకు ప్రత్యేక చట్టం ఉన్నదా?
- వారి అతిక్రమణలపై ఉపేక్ష ఎందుకు?
- హైడ్రాపై మరోసారి హైకోర్టు ఆగ్రహం

ప్రభుత్వ స్థలాల పరిరక్షణ పేరుతో పేదల నిర్మాణాలను మాత్రమే కూల్చివేయడాన్ని హైకోర్టు తీవ్రంగా తప్పుపట్టింది. నీటి వనరుల వద్ద సంపన్నులు చేపట్టిన నిర్మాణాల జోలికి ఎందుకు వెళ్లడం లేదని హైడ్రాను నిలదీసింది. పేదల నిర్మాణాలను కూల్చివేయడంతో సరిపెట్టకుండా పెద్దల నిర్మాణాలను తాకి చూడాలని వ్యాఖ్యానించింది. పేదలకు వర్తించే చట్టాలు పెద్దలకు వర్తించవా? సంపన్నులకు ప్రత్యేక చట్టాలు ఉన్నాయా? అని ప్రశ్నిస్తూ.. చట్టం అందరికీ సమానమేనని గుర్తుంచుకోవాలని హైడ్రాకు స్పష్టం చేసింది.

హైదరాబాద్, మార్చి 19 (నమస్తే తెలంగాణ): మురికివాడల్లోని పేదల నిర్మాణాలను కూల్చేసి పేపర్లలో ఫొటోలు అచ్చు వేయించుకోవడం కాదని, దుర్గం చెరువు, మియాపూర్ చెరువుల్లోని సంపన్నుల అక్రమ నిర్మాణాలను తొలగించినప్పుడే నీటివనరులను రక్షించి ప్రజాప్రయోజనాలను కాపాడినట్టు అని హైకోర్టు ధర్మాసనం అభిప్రాయపడింది. మీరాలం చెరువు వద్ద ఉమ్మడి సర్వే నిర్వహించి అక్రమ నిర్మాణాలుంటే తొలగింపునకు చర్యలు తీసుకోవచ్చని పేర్కొంది. రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ మండలం అత్తాపూర్‌లోని 329/1, 320/2, 329/3 సర్వే నంబర్లలో 6.10 ఎకరాల స్థలానికి సంబంధించి తాసిల్దార్ జారీ చేసిన నోటీసులను సవాలు చేస్తూ సామ్స్ ఫాతిమాఖాన్, మరొకరు హైకోర్టును ›12వ పేజీలో

కబ్జాకు హైడ్రా అండదండలా?

గంగారం చెరువును మట్టితో నింపేశారు

అక్రమార్కులకు 'హైడ్రా' సహకరిస్తున్నదా?

పీఏసీ చైర్మన్ ఆరికెపూడి గాంధీ నిలదీత › 12

23 నుంచి బ్యాంకుల సమ్మె

మూడు రోజులపాటు దేశవ్యాప్తంగా ఆందోళన › 11

ఉద్యోగ సంఘాల ఏర్పాట్లు

గురుకులంలో ఫుడ్ పాయిజన్

ఎస్సీ హాస్టల్‌లో 23 మంది విద్యార్థినులకు అస్వస్థత

రుద్రూర్, మార్చి 19: నిజామాబాద్ జిల్లా వర్ని మండలం కోటయ్య క్యాంప్‌లో గల ఎస్సీ సంక్షేమ హాస్టల్‌లో ఫుడ్ పాయిజన్ కావడంతో 23 మంది విద్యార్థినులు అస్వస్థతకు గురయ్యారు. వర్నిలోని బాలికల ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థినులు బుధవారం ఉదయం హాస్టల్‌లో పప్పు అన్నం తిని స్కూల్‌కు వెళ్లారు. 11 గంటల సమయంలో అస్వస్థతకు గురైన 23 మంది విద్యార్థినులు వాంతులు చేసుకున్నారు. వారిని హుటా హుటిన ప్రభుత్వ దవాఖానకు తరలించి చికిత్స అందించారు. ప్రాథమిక చికిత్స అనంతరం కోలుకున్న విద్యార్థినులను హాస్టల్‌కు తరలించారు. ఫుడ్ పాయిజన్ కావడం వల్లే ఇలా జరిగి ఉంటుందని డాక్టర్ స్నేహ తెలిపారు. డీఎంహెచ్‌వో రాజశ్రీ ఎస్సీ వెల్ఫేర్ హాస్టల్‌కు వచ్చి విద్యార్థులను పరామర్శించారు. మెనూ ప్రకారం భోజనం పెట్టాలని, నాణ్యత విషయంలో రాజీ పడొద్దని వార్డెన్ శిరీషకు సూచించారు.

మా ప్రభుత్వంలో.. › 11

నాకే న్యాయం జరగడం లేదు..!

అంబేద్కర్ విగ్రహం ముందు కాంగ్రెస్ నాయకుడి నిరసన

ఆర్థిక ఇబ్బందులతో ఏఆర్ కానిస్టేబుల్

ఆత్మహత్య › 11